# వయసొచ్చిన మనసు

## పొట్లూరు సుబ్రహ్మణ్యం




అది ఉదయం పదిగంటల సమయం. ఆ వీధి మధ్యలో నున్న ఒక డాబా ఇంటి ముందు ఆటో ఆగింది. అందులోంచి నలభై అయిదేళ్ల మధ్య వయస్కుడు, పాతికేళ్ల యువకుడు దిగారు. వారిని చూడగానే ఇంటి యజమాని నారాయణరావు ముఖం విప్పారింది.

మధ్యవయస్కుడు ఏదో మాట్లాడబోగా అందుకు అవకాశం ఇవ్వకుండా, "రండి.... రండి..." అంటూ లోనికి ఆహ్వానించాడు నారాయణరావు. ఆడపిల్లల తండ్రి కదా మరి.

కర్టెను వెనుకనుండి చూస్తున్న పద్నాలుగేళ్ల ఆరతి ఇంట్లోకి పరుగెత్తి విషయం చెప్పింది.

నారాయణరావు వాళ్లని సోఫాలో ఆసీనుల్ని చేసింతర్వాత నారాయణరావు భార్య జానకమ్మ కర్టెన్ తొలగించుకొని హాల్లోకి వచ్చింది.

"బాబూ! అంతా కులాసాయేనా" అంటూ కుశల ప్రశ్నలు వేసింది.

"అంతా బాగున్నారండి" మొహమాటంగా అన్నాడు మధ్యవయస్కుడు. యువకుడు మాత్రం సిగ్గుపడుతూ ఏం మాట్లాడలేదు.

"అక్కయ్యా! బావ చాలా బాగున్నాడే" అంది ఆరతి లోపల గదిలో అందంగా అలంకరించుకుని కూర్చుని ఉన్న అక్క కాదంబరితో.

"ఛ.... పోవే. అప్పుడే బావయినట్లు" ఏదో పుస్తకం తిరగేస్తున్న కాదంబరి అంది.

ఆమె చేతిలోని పుస్తకం క్రింద పడేస్తూ "లేదు తల్లీ. మీ చెల్లాయి చెప్పినట్లు నీక్కాబోయే శ్రీవారు ఎర్రగా, బొద్దుగా, అందంగా ఉన్నాడు. కాని పిసినారి అని మాత్రం చెప్పగలను" అంది ఆమె స్నేహితురాలు భాను.

"అంటే"

"పెద్ద ప్రైవేటు కంపెనీలో డైరెక్టరు కదా: ఎంత టిప్‌టాప్‌గా ఉండాలి. బి.సి.కాలం నాటి వాడిలా సాదా బట్టలు వేసుకొని పెళ్లి చూపులకొచ్చాడు."

"అవునే బాపూజీ అన్నట్లు ప్రతి ఒక్కరూ సింపుల్ లివింగ్ అండ్ హైథింకింగ్ అలవరచుకోవాలి".

"అబ్బో అప్పుడే సపోర్టా?"


"అదేం కాదు. ఇలాంటి పెళ్లిచూపులు ఎన్నయ్యాయో ఇంకెన్నున్నాయో" మధురంగా నవ్వింది కాదంబరి. ఆమెకు పెళ్లిచూపులంటేనే అలెర్జీగా ఉంది.

"అమ్మాయ్ కాఫీలు పట్టుకురా" లోపలికొచ్చి పిలిచింది జానకమ్మ.

"నేను రాను. చెల్లి చేత పంపండి".

"కాదంబరీ. పెళ్లిచూపులంటే నీకెందుకే అంత కోపం" మందలించింది జానకమ్మ.

"బాగా టిఫిన్లు మెక్కేరు. ఇకవాళ్ళ ఎంజాయిమెంటుకోసం బొమ్మల ప్రదర్శన" వినుక్కుంటూ కాఫీలుంచిన ట్రే చేతుల్లోకి తీసుకొంది కాదంబరి.



**దొందూ దొందే**

ఫ్రెష్‌గా గోవిందా చూపులు మాధురి మీద పడ్డాయి. పాత నటీనటులం. ఎంతైనా మనం మనం ఒకటి అంటున్నాడు. మళ్ళీ దేశ విదేశాల్లో స్టేజిషోలు కోసం ప్లాన్ చేస్తున్నాడు గోవిందా.

*ఎవరిని ఎలా కేష్ చేసుకోవాలో గోవిందాకి తెలిసినట్టు మరెవరికీ తెలీదేమో!*

*(మాధురీ మాత్రం తక్కువ తిందా?)*

"ఇతనే నీకు సరియైన జోడు. చూసిన తరువాత అనవు ఇలా. పందెం?"

"నోర్మూసుకోవే ముందు" చిరుకోపంతో స్నేహితురాలిని మందలించి ముందుకు కదిలింది కాదంబరి.

హాల్లోకి అడుగుపెట్టగానే పరకాయించి చూసింది. మనసులోనే హాండ్సమ్‌గా ఉన్నాడు అనుకుంది. యువకుడు మాత్రం ఆమె వైపొకసారి చూసి తలవంచుకున్నాడు.

"ఈమె మా పెద్దమ్మాయి కాదంబరి. పరిచయం చేశాడు నారాయణరావు. యువకుడు మరొకసారి చూశాడు. అతనినే చూస్తున్న కాదంబరి తలవంచుకొంది.

అప్పటివరకూ అక్కడి అతిథి సత్కారాలకు ఆశ్చర్యపోతున్న ఆ ఇద్దరికీ కాదంబరి ప్రత్యేకమైన అలంకారాలు చూడగానే పూర్తిగా అర్థమై ముచ్చెమటలు పోసాయి. అవతలి వారేం మాట్లాడుతున్నా వీరు వినే స్థితిలో లేరు.

"సార్ మీతో కొద్దిగా మాట్లాడాలి. ఇలా వస్తారా" నారాయణరావుని బయటికి పిలిచాడు మధ్యవయస్కుడు.

నారాయణరావు బయటికి నడిచాడు. వారిద్దరితోబాటు యువకుడు కూడా లేచి వెళ్లాడు.

వరండాలోకి వచ్చిన మధ్యవయస్కుడు "నాపేరు నరహరి అండి. వీడు నా బావమరిది మాధవ్" అంటూ తాము వచ్చిన పని చెప్పాడు. నరహరి మాటలు విని నారాయణరావు స్టన్ అయ్యాడు. తరువాత తన కుమార్తె పెళ్లిచూపుల విషయం యావత్తూ చెప్పాడు.

"అరెరె. ఎంత పని జరిగింది? ఇప్పుడెలా?" బాధపడుతూ అన్నాడు నరహరి. మాధవ్ ముఖం నల్లగా మాడిపోయింది.

"ఇందులో ఎవరి పొరపాటూ లేదు. అందరం ఎవరి ధోరణిలో వాళ్లమున్నాం. నా స్నేహితుడి తరపున వచ్చినందుకు నాకెంతో ఆనందంగాఉంది. మీరు ఇంట్లో కూర్చోండి" అంటూ ఆప్యాయంగా ఆహ్వానించాడు నారాయణరావు. నరహరి, మాధవ్ మౌనంగా ఉండిపోయారు.

"వాళ్ళొచ్చి వెళ్లేంతవరకూ నాకు తీరిక ఉండకపోవచ్చు. వాళ్లు వెళ్లింతరువాత మనం తీరిగ్గా మాట్లాడుకుందాం. ముందు ఫలహారాలు హోటలునుంచి తెప్పించాలి" అంటూ హడావుడిగా లోపలికి వెళ్లాడు నారాయణరావు.


నరహరికి, మాధవ్‌కి ఇక అక్కడ ఉండబుద్ధి పుట్టక నెమ్మదిగా మెయిన్ బజారువైపు నడక సాగించారు.

పెళ్లి సంబంధం తెచ్చిన రామనాథశాస్త్రి తనకేదో అర్జంటు పనుందని, తాను రాలేనని, అబ్బాయి, అతని తరపున ఇంకొకరు ఆరోజు ఉదయాన్నే వస్తారని, తాను లేకపోయినా కార్యం నిర్విఘ్నంగా జరిపించమని చెప్పి వెళ్లిపోయాడు. అయితే వ్యక్తులు కొత్తవారు కావడంతో నారాయణరావు ఇబ్బందిలో పడ్డాడు.

"పొరపాటు జరిగింది జానకీ. వీళ్ళు పెళ్లి చూపులకు వచ్చినవాళ్లు కాదు. నా స్నేహితుల తరపువాళ్లు. అసలు వాళ్లు ఇంకా రాలేదు" అన్నాడు భార్యతో.

అంతవరకూ తన కుమార్తె వాళ్లకు నచ్చి ఉంటుందని, తన భర్తను బయటికి తీసుకువెళ్లింది ఇతర విషయాలు మాట్లాడటానికి అయ్యుంటుందని భావించిన ఆమెకు అసలు విషయం తెలిసి బాధపడింది. కాదంబరి ఏమీ బాధపడకపోయినా తల్లిదండ్రుల శ్రమ చూసి విచారించింది.

"బాధపడకమ్మా. వచ్చేవాళ్లకు కాఫీలు ఇస్తే



పారిపోతుంది. ఎందుకులేనిపోని ఆర్భాటాలు" అంది.

"నీకు తెలియదు. నువ్వూరుకోవే" అంటూ కూతుర్ని మందలించి తన పనుల్లో తాను మునిగిపోయింది జానకమ్మ.

ఇంతలో "టెలి(గ్రాం" అని కేక వినిపించడంతో నారాయణరావు బయటికి వెళ్లాడు. టెలి(గ్రాం అందుకొనిచించాడు.

"అనివార్య కారణాలవల్ల తాము ఈరోజు రావడం లేదని, వారం రోజుల్లో మంచి రోజు నిర్ణయించుకొని రామనాథశాస్త్రితో బాటు తాము రాగలమని పెళ్లివారు పంపిన వర్తమానమది.

నారాయణరావు గుండెల నిండుగా గాలి పీల్చుకొని భార్యకు, పిల్లలకు ఈ విషయం చెప్పాడు. అప్పుడు గుర్తొచ్చింది నారాయణరావుకు, నరహరి, మాధవ్‌ల విషయం.

"జానకీ రాకరాక వచ్చారు నా స్నేహితుని కుమారుడు, అతని బావ విషయం తెలిసి బాధపడుతూ ఎటు వెళ్లారో" అన్నాడు విచారంగా.

"పాపం" అంటూ తనూ మనస్ఫూర్తిగా విచారించింది జానకమ్మ.

కాదంబరికి కూడా మనసులో ఎందుకో బాధనిపించింది.

కొంతసేపటికి తిరిగి వచ్చిన ఇద్దరినీ నారాయణరావు, జానకమ్మ సాదరంగా ఆహ్వానించారు. కాదంబరి, ఆరతి ఇప్పుడు బిడియపడలేదు. నవ్వుతూ చూశారు.

"ఏం చేస్తాం నాయనా. మాకుండేది ఇద్దరు ఆడపిల్లలు. ఇద్దరినీ డిగ్రీ వరకు చదివించి పెళ్లిళ్లు చేయాలని మా ఉద్దేశ్యం. మా అమ్మాయి కాదంబరి ఎం.ఎ. పాసయింది. ఎన్నో పెళ్ళి సంబంధాలు వచ్చాయి. కాని ఒక్కటీ కుదరలేదు" బాధగా అంది జానకమ్మ.

"ఏమండీ మీరైనా అమ్మకు చెప్పండి. నాకు పెళ్లి తొందర లేదని" చొరవ తీసుకొని అంది కాదంబరి.


నరహరి నవ్వాడు. మాధవ్ తలవంచుకొని చేతిగోళ్లు చూసుకొంటున్నాడు.

మాధవ్‌కి వచ్చిన ఇంటర్వ్యూ సంగతి విని, "చాలా సంతోషం బాబూ. రేపు జాగ్రత్తగా ఇంటర్వ్యూకి అటెండుగా" అంటూ కొన్ని సూచనలిచ్చాడు నారాయణరావు.

ఆ రాత్రి తమకు కేటాయించిన గదిలో కూర్చుని లెక్చరరు ఇంటర్వ్యూకి ప్రిపేరవసాగాడు మాధవ్.

మరుసటిరోజు ఇంటర్వ్యూ పూర్తిచేసుకొని వచ్చి తన వస్తువులు బ్యాగ్‌లో సర్దుకుంటున్న మాధవ్ దగ్గరికి వచ్చింది కాదంబరి.

"ఏమండీ ఇంటర్వ్యూ ఎలా ఫేస్ చేశారు" అంది అక్కడున్న కుర్చీలో కూర్చుంటూ.



## నరకం

*నేను ముంబై వదిలి ఎక్కడికైనా దూరంగా పారిపోవాలనుంది. అయితే నాకు అనుమతి లభించడంలేదు. నాది సువిశాలమైన దేశం అందమైన ప్రకృతిని ఆశించిన నా దేశం. నలుమూలలకీ పక్షిలా ఎగిరిపోవాలనుంది. అయితే ఎప్పుడా అదృష్టం లభిస్తుందో ఏమో! నిజం చెప్పాలంటే ఈ బ్రతుకో నరకంలా వుంది. అంటున్నాడు సంజయ్‌దత్.*

*(మరపురాని బాధకన్నా మధురమే లేదు!)*

మాధవ్ కొద్దిగా సిగ్గుపడి, "బాగానే చేశానండీ. కానీ ఇంటర్వ్యూకి చాలామంది హాజరయ్యారు. ఉన్నది ఒకే లెక్చరరు పోస్టు. నమ్మకం లేదండీ" అన్నాడు.

"అండీ ఏమిటండీ. మీకంటే చిన్నదాన్ని పేరుతో పిలవండి చాలు".

నవ్వి ఊరుకున్నాడు మాధవ్. క్షణం ఆగి, "నిన్న జరిగిన దానికి సారీ అండీ. ఈ విషయంలో నన్ను క్షమిస్తారు గదూ" అన్నాడు మాధవ్.

"ఏం తప్పు చేశారని మిమ్మల్ని క్షమించాలండీ. రావలసిన వారు రాలేదు. వాళ్లకోసం ఎంత శ్రమించి పిండివంటలు చేశారండీ మావాళ్లు. చివరకు వాళ్లు రాకుండా అవి వేస్టయి ఉండేవి కదా. మీరొచ్చి ఉండకపోతే అవేం కావాలి. క్షమించకూడనిది వాళ్లనండి".

"ఆవేశపడకండి. శుభకార్యం కదా. ఏవో అవాంతరాలు ఉండి రాలేకపోయి ఉంటారు".

"మీరూ వాళ్లని సమర్థిస్తారా. కాకపోతే సంసారయాత్రలో ఆడదానికి మగవాడు ఎంత అవసరమో, మగవాడికీ అంతే గదండీ. ఆ మాత్రాన ఆడదానికే మగాడి అవసరం ఉన్నట్లు ఈ డబ్బిచ్చి కొనుక్కోవడమేమిటండీ. అసలు పెళ్లిచేసుకోవడం నాకిష్టం లేదు. ఏదైనా ఉద్యోగం చేయాలని నా కోరిక. మా తల్లిదండ్రులు వింటేగా" ఆవేశంగా అంది కాదంబరి.

"బాధపడకండి. జీవితంలో ఇలాంటివి మామూలే".

"బాధ దేనికండీ. పెళ్లికాలేదని నాకు బాధా. పెళ్లయితేనేనండీ మా బాధలు మొదలయ్యేది. భర్త, సంసారం, పిల్లలు, ఆడబిడ్డలూ, అత్తమామలు వీళ్లతో వేగాలి. పెళ్లయిన వాళ్ల బాధలు చూస్తూనే ఉన్నాం గదా".


"ఆవేశపడకండి. అన్ని కాపురాలూ అలా ఉండవు".


"అనుభవజ్ఞులులాగ చెబుతున్నారే. మీకు వివాహమయిందా" పకపకా నవ్వింది కాదంబరి. సిగ్గుపడ్డాడు మాధవ్. "అప్పుడేనా. ఇంకా జీవితంలో స్థిరపడందే" చిన్నగా అన్నాడు.

"ఈ ఇంటర్వ్యూ సక్సెస్ అవుతుందిలెండి. నా మనసు పదే పదే చెబుతోంది."

"థాంక్సండీ. మీకూ ఈ పెళ్లిచూపులు సక్సెస్ కావాలని మనసారా కోరుకుంటున్నాను".

"మహానుభావా. నా తొమ్మిదో పెళ్లిచూపులు నీతోనే జరిగాయి. అదే సక్సెసయితే నిన్ను నా






చిత్రభాను సంవత్సర ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13న ఐ.సి.ఎఫ్ తెలుగు సంక్షేమ సంఘం డాక్టర్ అంబేద్కర్ అరంగం నిర్వహించిన కార్యక్రమంలో శ్రీమతి సాయిలక్ష్మి ప్రార్థనా గీతాన్ని ఆలపిస్తున్న దృశ్యం.

సంఘం కార్యదర్శి ఆర్. నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ సి.హెచ్. ధర్మారావు, జగన్నాథం, డాక్టర్ సి. మోహన్ రెడ్డి, పెరుమాళస్వామి ఋషి దంపతులు, ఛైర్మన్ పి.యు.కె. రెడ్డి మొదలగువారిని చిత్రంలో చూడవచ్చు.

గుండెల్లో దాచుకుని పూజించుకుంటాను" మనసులోనే అనుకుంది కాదంబరి.

వీథిలోనుంచి "మాధవా త్వరగా రా" అన్న నరహరి కేక వినిపించేసరికి మాధవ్ లేచాడు.

"బెస్ట్ ఆఫ్ లక్" అంటూ విష్ చేసి అక్కడనుంచి వెళ్లిపోయింది కాదంబరి.

"ఎంత అందంగా ఉందీమె. ఎంత మధురంగా మాట్లాడుతుంది" అనుకున్నాడు మాధవ్.

నరహరి, మాధవ్‌లు వెళ్తుంటే నారాయణరావు కుటుంబ సభ్యులంతా గుమ్మంలోకి వచ్చి వీడ్కోలు చెప్పారు. తన కుమార్తె వివాహానికి తన స్నేహితుడు, అతని కుటుంబ సభ్యులంతా తప్పక రావాలని కోరాడు నారాయణరావు. మాధవ్ ఇంటర్వ్యూ అటెండు అయిన విధానం తెలిసి ఉండడంతో అతనికి తప్పక ఆ ఉద్యోగం వస్తుందన్న ఆశాభావాన్ని కూడా వ్యక్తపరిచాడు.

కాదంబరికి మాధవ్‌తో పరిచయం ఒక మధుర స్మృతిలా మిగిలిపోయింది.

* * *

రామనాథశాస్త్రి ముందుగా చెప్పిన ప్రకారం ఆరోజు నారాయణరావు ఇంటిముందు టాక్సీ వచ్చి ఆగింది. అందులోంచి ముప్పయి ఏళ్ల యువకుడు శ్యామలరావు, అతని తల్లి, తండ్రి, రామనాథశాస్త్రి దిగారు.

వాళ్లు దర్జాగా లోపలికి వచ్చి, ఠీవీగా సోఫాల్లో కూర్చున్నారు. శ్యామలరావు తల్లి కామాక్షమ్మ హాలంతా పరిశీలనగా చూస్తోంది. తండ్రి రఘురామయ్య తుండుగుడ్డ భుజంమీంచి జారిపోతుంటే పైపైకి నెట్టుకుంటున్నాడు.

రామనాథ శాస్త్రి తన వెనుక తలమీద పిలక లయబద్ధంగా ఊగుతూ ఉంటే పిల్లవాడి గుణగణాలను వర్ణించి పారేస్తున్నాడు.

"అబ్బాయి రత్నమండీ. సాంప్రదాయకమైన కుటుంబం. చెడ్డ అలవాట్లు లేవు. అమ్మా, నాన్న మాట జవదాటడు. తన పనేమో, తనేమో. ఇప్పుడు డిస్ట్రిక్టు మేనేజరు, కొన్ని నెలల్లో డివిజనలు మేనేజరు అవుతాడు' శాస్త్రి పొగుడుతున్నంత సేపూ కామాక్షమ్మ ఆనందంగా తలూపుతూనే ఉంది.

టిఫిన్ తృప్తిగా తిన్నారు. తరువాత కాఫీలు పట్టుకొచ్చింది కాదంబరి. తెల్లని శరీరఛాయకు స్నఫ్ కలరు చీర, జాకెట్టు ఆమె అందాన్ని రెండింతలు చేశాయి. పొడవైన జడ, అందులో వొద్దికగా తురిమిన మల్లెచెండు.

కాదంబరి నడుస్తున్నంత సేపూ తదేకంగా చూస్తూనే ఉంది కామాక్షమ్మ. కాఫీ అందిస్తూ, తలెత్తి చూసిన ఆమెకు శ్యామలరావు నవ్వుతూ తననే చూడ్డం కనిపించింది. కాదంబరి సీరియస్‌గా కాఫీ అందించి ఎదురు కుర్చీలో కూర్చుంది.

ఇక అమ్మాయి గురించి చెప్పడం మొదలుపెట్టాడు రామనాథశాస్త్రి. "అమ్మా, నేను నారాయణరావుని చిన్నప్పటినుండీ ఎరుగుదును. ఈయన కాలేజీలో సీనియర్ లెక్చరరుగా ఉద్యోగం చేస్తున్నాడు. నా మాట జవదాటడు. నిప్పులాంటి వంశం. ఆ అమ్మాయిని చూశారుకదా. వజ్రపు తునక. మీ ఇంట్లోకి అడుగుపెడితే లక్ష్మీదేవి కదలి వచ్చినట్లే" చెప్పుకు పోతున్నాడు.

కాదంబరి తల్లిదండ్రులు తృప్తిగా చూస్తుంటే కామాక్షమ్మ మౌనంగా వింటూ కూర్చుంది. శ్యామలరావు కాదంబరినే అభిమానంగా చూడసాగాడు.

"అమ్మాయి పొడవు ఇంకో రెండంగుళాలు తక్కువ ఉంటే బాగుండేది" అంది కామాక్షమ్మ.

వాళ్లు తననంత పరిశీలనగా చూస్తుంటే ఒళ్లంతా కంపరమెత్తినట్లుగా ఉంది కాదంబరికి.

"అమ్మాయ్. ఎంతవరకు చదివావ్" మళ్లీ అడిగింది కామాక్షమ్మ.

"ఎం.ఏ. వరకండీ".

"అంతేకాదండీ అమ్మాయి టైపు హైయ్యరు పాసయింది. కంప్యూటరు నేర్చుకుంటోంది" కళ్లు పెద్దవి చేసి మరీ చెప్పాడు రామనాథశాస్త్రి.

"సంసారపక్షపు స్త్రీలకు అంతంత చదువులెందుకండి. ఈ టైపులు, కంప్యూటర్లు అంటేనే నాకు ఒళ్లుమంట".

కామాక్షమ్మ మాటలకు కాదంబరి మనసు చివుక్కుమంది. జానకమ్మకు కూడా ఆమె మాటలు ఎబ్బెట్టుగా అనిపించాయి.

మళ్లీ కామాక్షమ్మ అందుకుంది. "నే చెప్పేది నిజమమ్మా. మా వంశంలో చదువంటే స్కూలు ఫైనలే. ఆడపిల్లలు పెద్దమనిషి అయితే బయటకు వెళ్లేవారు కాదు. ఆ ఆచారాన్ని ఎదిరించి మా బంధువొకాయన తన కూతుర్ని స్కూలు ఫైనల్ కాగానే టైపుకు పంపాడు. అక్కడ ఎవరో ఆ అమ్మాయిని వలలో వేసుకున్నారు. కొన్నాళ్లకు ఆ అమ్మాయికి ఇంకొకరితో వివాహం నిశ్చయమైంది. దాంతో ఆ అమ్మాయి తను ప్రేమించిన పిల్లాడితో లేచిపోయింది. అందుకేనమ్మా నా అనుమానం".

కాదంబరి గుండెలు మండాయి. ఆమె అన్నందుకేగాక శ్యామలరావు తల్లి మాటలకు "అవునవును" అంటూ వంత పాడినందుకు.

జానకమ్మకెందుకో భయం పుట్టిస్తున్నాయి ఆమె మాటలు. కూతురివైపు చూసింది. కోపాన్ని దాచుకున్నట్లు ముఖంలోని భావాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి.

"హ.... హ....హ...... దాందేముంది లెండి. మా అమ్మాయిని చదివించింది మొదటి కారణం నాలెడ్జి కోసం అయితే, రెండోది జీవిత భద్రత కోసం" నవ్వుతూ అన్నాడు నారాయణరావు.

వాళ్ల ఆత్రుతనూ, పశుప్రవర్తననూ చూస్తుంటే ఏడవాల్నో, నవ్వాల్నో అర్థం కాలేదు కాదంబరికి. వాళ్ల డబ్బు, దర్పం చూస్తుంటే అంత ఎత్తున ఉన్నాయి. సంస్కారం చూడబోతే ఇంత హీనంగా ఉందే అనుకొంది.

"ఉదాహరణకు, స్వయాన నారాయణరావు బాబాయి కూతురు ఒకామె ఉండేదమ్మా. ఇటీవల

ఆమె భర్త ఒక యాక్సిడెంటులో చనిపోయాడు. ఆమెకు ఇద్దరు పిల్లలు. అతను స్టేట్ గవర్నమెంటు ఉద్యోగి. ఆమె చదువు చూడబోతే అయిదవ క్లాసు ఫెయిలు. ఉద్యోగమివ్వడానికి అర్హూరాలు కాకపోవడంతో ఆమెకు ఉద్యోగం రాలేదు. అదే చదువుంటే వెంటనే 'భర్తస్థానంలో ఆమెకు ఉద్యోగమిచ్చేవాళ్లు. తన పిల్లల్ని తాను దివ్యంగా పోషించుకునేది" చెప్పాడు రామనాథశాస్త్రి.

అందుకా వాళ్లమ్మాయిని బాగా చదివించి, టైపు, కంప్యూటర్లు నేర్పించేది. శుభమా అంటూ పెళ్లి చూపులకొస్తే ఇటువంటి అప్రాచ్యపు మాటాలా... శివ శివా... వాడు చస్తే హాయిగా తను మానాడి కొచ్చే పెన్షను తీసుకుంటూ ఉద్యోగం చేయాలనా వాళ్ల ఉద్దేశం.." రంకెలు వేయసాగింది కామాక్షమ్మ.

తన మాటల్ని ఇలా తప్పుగా అర్థం చేసుకొనేసరికి బిత్తరపోయాడు రామనాథశాస్త్రి.

"అరెరె. ఏమిటమ్మా మీరనేది" కంగారుపడ్డాడు నారాయణరావు.

జానకమ్మ గుండె దడపట్టుకుంది, 'ఏమిటీ విధి వైపరీత్యం' అని.

కామాక్షమ్మ, వెనుకనే ఆమె భర్తా, కుమారుడు పైకి లేచారు, వెళ్లడానికి ఉద్యుక్తులవుతూ.

"ఆగండి... వెళ్లేముందు నా మాట కొద్దిగా వినండి" ఆడపులిలా గర్జించింది కాదంబరి లేచి నిలబడి.

బొమ్మల్లా నిలబడిపోయారంతా.

"ఇందాకట్నుంచి చూస్తున్నాను. మీరు మనుషులేనా? మీరు నన్ను పొడవన్నారు. సన్నగా ఉన్నానన్నారు. ఎందుకు? మీ అబ్బాయి పొట్టిగా, లావుగా ఉన్నాడనేగా. మీ అబ్బాయికి సరిపడేంతగానే ఎదగాల్నా."

"ఏమండీ అబ్బాయిగారూ. తల్లిదండ్రులమాట జవదాటరని, ఎటువంటి దురలవాట్లు లేవని అన్నారు. గుడ్డిగా, ఛాందసులు, మూర్ఖులు అయిన తల్లిదండ్రుల మాటలు జవదాటకపోవడమూ దురలవాటేనంటీ. సొసైటీ ఎంత ఫాస్ట్‌గా, ఫార్వర్డ్ అవుతూ ఉంది. దాంతోపాటు సాంఘిక జీవనమూ ఎలా మారుతూ ఉంది. స్వంత ఆలోచనలు, స్వంత భావాలు లేకపోవడం ఎంత మూర్ఖత్వం.

నేను వివాహం లేకపోయినా ఉద్యోగం చేసుకుంటూ, నా కాళ్లమీద నేను బ్రతకగలననే నమ్మకం నాకుంది. నేను మీలా తెరచాటు బొమ్మను కాదు. మీరు మనుషులు పెరిగారే కాని మనసులు విశాలం కాలేదు. ఆడపిల్లలు చదువుకుంటే కారెక్టరు పోతుందని భావించే నెగిటివ్ ఆలోచనలు కల ఛాందసులు మీరు. ఉద్యోగం చేస్తున్న మీకు జీవిత బీమా కంపల్సరీగా కట్టుకుంటున్నారు. కారణం ఉద్యోగం మధ్యలో ఏదయినా జరిగితే మీమీద ఆధారపడ్డ వారి రక్షణకోసం. అంతేగాని మీరు నమ్మకంగా ఉద్యోగం మధ్యలో చచ్చిపోతారని కాదు. మీకయితే ఒకటి, మాకయితే ఒకటీనా. మీ స్వంత బుర్రతో ఆలోచించండి" పులిలా అరచింది కాదంబరి.

ఎవరో కిక్కురుమనలేదు. శ్యామలరావు వంచిన తల ఎత్తలేదు.

"నాన్నా, నాకిప్పుడు పూర్తిగా జ్ఞానోదయమయింది. నా శరీరానికే కాదు. మనసుకీ వయసొచ్చింది నాన్నా. మిగిలిపోయిన ఒకటీ అరా ఛాందస భావాలు పూర్తిగా కరిగిపోయాయి. నాకు మాధవ్ పూర్తిగా నచ్చాడు. వీలుంటే అతని అభిప్రాయం కనుక్కోండి. అతడు సంస్కారవంతుడు. విజ్ఞానవంతుడు". స్థిరంగా చెప్పి వడివడిగా లోపలకు నడిచింది.

ఎదురొచ్చిన స్నేహితురాలి భుజంమీద తలవాల్చి వెక్కి వెక్కి ఏడవసాగింది.

❋

# రియాసేన్ ముచ్చట్లు



'సిరివెన్నెల' చిత్రం చూసిన వాళ్ళెవరికైనా మూన్ మూన్‌సేన్ గుర్తుండే వుంటుంది. మూన్ మూన్ సేన్ కూతురు రియాసేన్ ఇపుడిపుడే బాలీవుడ్‌లో మొగ్గలా విచ్చుకుంటోంది. అయినా ఆమె మనోభావాలు పెద్ద ఆరిందలా వున్నాయి. చదవండి...

✳ నేను సినిమా నటిని కాకముందే నటించాను. అప్పుడు అమ్మ మూన్‌మూన్ సేన్ చాలా బిజీగా వుండేది. రైమా నేనూ చాలా చిన్నవాళ్ళం. సెట్‌లో దర్శకులతో మాట్లాడుతుంటే మురిసిపోయే వాళ్ళం.

✳ 'ఫల్గుణీ ఫథక్' నేను పదహారేళ్ళ వయసులోనే చేశాను. ఆ పాట సంచలనం రేపింది. తర్వాత చాలా మ్యూజిక్ ఆల్బమ్స్ చేశాను. ఎక్కడికి వెళ్ళినా ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. ఆశాబోన్స్లే, సోను నిగమ్‌లాంటి వాళ్ళు మెచ్చుకున్నారు. నా దృష్టిలో సంగీతం, నృత్యం నటన అన్నీ ఒకటే!

✳ మాఅమ్మా, నాన్నా నన్ను చాలా ఎంకరేజ్ చేశారు. నాకు తెలీని విషయాలు అమ్మా నాన్నా ఇద్దర్నీ అడిగితెలుసుకుంటాను. డాడీ ఎప్పుడూ మా ఇష్టానికి అడ్డు చెప్పలేదు.

✳ నా దృష్టిలో ఎన్. చంద్ర గొప్ప డైరెక్టర్. స్క్రీన్‌టెస్ట్‌తో పనిలేకుండా డైరెక్టుగా షూట్ చేశారు. షూటింగ్ సమయంలో నన్నేడిపించేవారు. నేను అంతకంటే ఏడిపించేదాన్ని.

✳ ఇండస్ట్రీలో ఎంతమంది వున్నా. నేను పోటీగా ఫీలవను. ఎందుకంటే ఎవరి కెపాసిటీ వారిది. భయపడి ఏం సాధించగలం?

✳ నేను షూటింగ్‌లో పాల్గొంటే సింగల్ టేక్‌లో ఓ.కే. అయిపోవాల్సిందే.

✳ లింకులు గురించి భయపడే మనస్తత్వం కాదు నాది. లింకులు లేనిదెవరు? ఇవ్వాళ ఒకరు రేపు మరొకరు.

✳ చిన్నప్పటి నుంచీ గ్లామరు ప్రపంచంలో కలిసిమెలిసి పెరగడం వలన రియల్ ఎంజాయ్‌మెంట్‌ని కోల్పోతున్నానేమో అనిపిస్తోంది. అయినా గ్లామరూ , డబ్బూ, మరో ప్రొఫెషన్‌లో రావు.

✳ నా దృష్టిలో ఫ్రెండ్షిప్ వేరు, ప్రేమ వేరు. ఒకదానితో మరొకటి సంబంధం వుండవలసిన అవసరంలేదు" అంటోంది.

**- సాయిరాం**